వీరవనిత చాకలి ఐలమ్మ





నగరంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ నాయకులు.. సీపీ కార్యాలయంలో..

సాక్షి నెట్‌వర్క్: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్‌ముఖ్‌ను ఎదురించిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ కొనియాడారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో గల ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నేతలు, అధికారులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..



బీసీ మహాసభ ఆధ్వర్యంలో..



కొలిప్యాక్ గ్రామంలో..



ఇందల్వాయిలో..

దేశ ప్రతిష్ట దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యలు

- దేశంలో అల్లర్లు సృష్టించేందుకు కుట్ర
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీ మాటలు దేశంలోనే కాకుండా.. దేశం బయట కూడా భారతదేశ సార్వభౌమాధికారం, దేశ భద్రతకు భంగం వాటిల్లే విధంగా ఉన్నాయన్నారు. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.నాయకులు సందీప్ కుమార్, సంజీవ్, పవర్ సాయినాథ్, బాలకృష్ణ, కెప్టెన్ రాజు, కిరణ్, ఎస్సీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగర సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ నగర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అభివృద్ధి పనులకు నిధులను కేటాయించడం లేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని గాజుల్‌పేట్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం ఆయన భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి డివిజన్‌కు జనరల్ ఫండ్ నుంచి రూ.10లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తున్నామన్నారు. మేయర్ నీతుకిరణ్, కార్పొరేటర్ బట్టు రాఘవేంద్రర్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం పరిశీలన..

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం గురువారం రెండోరోజు కొనసాగింది. శిబిరాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ మకరందు, డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా డీఎస్ స్మారక పోటీలు



నిజామాబాద్‌నాగారం: నగరంలో డీఎస్ స్మారక పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గురువారం కబడ్డీ, బాస్కెట్‌బాల్, ఖోఖో, బాక్సింగ్ పోటీలు జరిగాయి. పోటీలను సొసైటీ అధ్యక్షుడు సంజయ్ పరిశీలించారు. నిర్వహకులు సాయిలు, పీడీ విద్యాసాగర్, పీఈటీ, క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలు శుక్రవారం ముగియనున్నాయి.

ముగిసిన శిక్షణ

సిరికొండ: మండలంలోని గడ్కోల్ రైతు వేదికలో మంచి నీటి సహాయకులకు గత నాలుగు రోజులుగా ఇస్తున్న శిక్షణ గురువారం ముగిసింది. ఏఈ హర్షద్ మాట్లాడుతూ.. శిక్షణలో నేర్చుకున్న విషయాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. డీఈ ధర్మేందర్, శిక్షకుడు లక్ష్మీనారాయణ, హేమంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఐసెట్ నూతన విద్యార్థులకు హెల్ప్ డెస్క్

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో గురువారం తెయూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఐసెట్ ద్వార ప్రవేశం పొందే ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. సంఘ సభ్యులు శివ, నాగరాజు, సాయినాథ్, నవీన్ పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన నాయకులు



సిరికొండ/ఖలీల్‌వాడి: సిరికొండ మండల కాంగ్రెస్ బంజారా నాయకులు గురువారం పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో కలిసి, సన్మానించారు. నాయకులు బాలరాజ్‌నాయక్, సంతోష్ నాయక్, శివాజీ నాయక్, చందర్ నాయక్ ఉన్నారు. అలాగే బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, పైసా ఎల్లయ్య, కోనేరుసాయికుమార్ తదితరులు పీసీసీ చీఫ్‌ను కలిసి సన్మానించారు.

29న మెగా ఉచిత వైద్య శిబిరం

సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో ఈ నెల 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ గురువారం జిల్లాకేంద్రంలో ఆయన డీసీపీ కోటేశ్వర్‌రావును ఆహ్వానించారు.రాజేందర్, రవి, రాజు, వినోద్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సందర్శన

నిజామాబాద్ రూరల్: డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం, సుద్దపల్లి గురుకుల పాఠశాలలను గురువారం ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు ప్రశాంత్, సుభాష్, మహేష్, మహిపాల్ ఉన్నారు.

ఐఎన్టీయూసీలో చేరిక

ఖలీల్‌వాడి: జిల్లాలోని వివిధ కార్మిక సంఘాల నాయకులు గురువారం ఐఎన్టీయూసీ నాయకుడు మల్యాల గోవర్దన్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ చేరారు. హైదరాబాద్‌లోని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీధర్, భాస్కర్‌రెడ్డి, నరసింహగౌడ్‌లు వారికి కండువాలు కప్పి సంఘంలోని ఆహ్వానించారు.

శ్రీరాంనగర్ తండాలో వైద్య శిబిరం

మోపాల్: మండలంలోని శ్రీరాంనగర్ తండాలో గురువారం సూర్య ఆరోగ్య సంస్థ, జిల్లా వైద్యారోగ్యశాఖ, మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులను పరీక్షించి, అవసరమైన వారికి మందులు అందజేశారు.

సంస్థ ప్రతినిధులు అమృత రాజేందర్, వినోద్‌కుమార్, అఖిల్, కోమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

నిజామాబాద్‌రూరల్: నగరంలోని శబ్ద తరంగిణి సంస్థ కార్యాలయంలో గురువారం కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి సంస్థ సభ్యులు పూలమాలలు వేసి నివాళుర్పించారు.

శృంగేరీ పీఠాన్ని దర్శించుకున్న జెడ్పీ మాజీ చైర్మన్



నిజామాబాద్ రూరల్: స్టడీటూర్‌లో భాగంగా జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్న గారి విఠల్‌రావు గురువారం కర్ణాటకలోని శృంగేరీ పీఠాన్ని దర్శించుకున్నారు. రాంకిషన్‌రావు, ధఫేదర్‌రాజు, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్‌రావు, లక్ష్మారెడ్డి, పోతన్‌రావు, సూదం రవిచందర్, వెంకట్‌రావు, సురేష్, గంగాధర్ ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో గురువారం 'చలో హైదరాబాద్' ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను గ్రామ పంచాయతీ వర్కర్స్ సీనియర్ నాయకులు ఆవిష్కరించారు. జీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

ఎంఈవోలకు సన్మానం



నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ నార్త్, సౌత్, మోపాల్ ఎంఈవోలుగా బాధ్యతలు చేపట్టిన వెంకట నారాయణగౌడ్, సాయారెడ్డి, గేమ్‌సింగ్‌ను గురువారం జిల్లాకేంద్రంలోని డీఈవో కార్యాలయంలో పీఆర్టీయూ నాయకులు సన్మానించారు. సంఘ ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మునిపల్లిలో అటెండర్‌కు..

జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి జెడ్పీహెచ్ఎస్ అటెండర్ బొబ్బిలి చంద్రశేఖర్ బదిలీపై వెళ్లగా, గురువారం వారిని హెచ్‌ఎం రాజేశ్వరిదేవి, ఉపాధ్యాయులు సన్మానించారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండప నిర్మాణానికి భూమిపూజ

సుభాష్‌నగర్/నిజామాబాద్ రూరల్: నగరంలోని సిర్నాపల్లి గడీ ప్రాంతంలో దేవి నవరాత్రుల సార్వజనిక్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే దుర్గామాత మండప నిర్మాణానికి గురువారం ప్రతినిధులు భూమిపూజ చేశారు. అలాగే గాజులపేటలో స్థానిక యూత్ సభ్యులు దుర్గామాత మండప నిర్మాణానికి భూమిపూజ చేశారు.

నేడు స్వర్ణామృతప్రాశన మందు పంపిణీ

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల ఆలయంలో శుక్రవారం 15ఏళ్ల లోపు చిన్నారులకు స్వర్ణామృత ప్రాశన మందు పంపిణీ చేయనున్నట్లు మా పల్లె చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నరసింహాదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల తల్లిదండ్రులు తమ పిల్లలను ఆలయానికి తీసుకువచ్చి దివ్యౌషధాన్ని స్వీకరించాలని కోరారు.

ఘనంగా ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు

నిజామాబాద్ నాగారం: నగరంలో గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మినరల్ డెవలప్‌మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ సభ్యులు కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. గుజ్జెటి వెంకట్‌నర్సయ్య, ఎనుగందుల మురళి, సిలివేరి గణేష్, గంగచరణ్, సత్యపాల్, పోతూ నారాయణ, సూర్యప్రకాష్, పెంటిదేవిదాస్ ఉన్నారు.

క్రీడా పోటీల్లో ప్రతిభ

జక్రాన్‌పల్లి: మండలస్థాయి క్రీడాపోటీల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఐదు విభాగాల్లో పోటీల్లో పోటీ చేసి విజయం సాధించారు. విద్యార్థులను గురువారం పాఠశాల కరస్పాండెంట్ గణేష్, పద్మ అభినందించారు.

మోపాల్ మండలంలో..



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో బడిపిల్లల సృజనాత్మక రచనా శిల్పశాల, అవ్వా తాతలకు ఉత్తరం రాద్దాం రండి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలు రాసిన లేఖలతో 'సిరిలేఖలు' అనే పుస్తకాన్ని తీసుకురానున్నామని ఇందూరు బాలసాహిత్య వేదిక అధ్యక్షుడు కాసర్ల నరేష్‌రావు తెలిపారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.హెచ్‌ఎం సత్యనారాయణ,టీచర్లు ఉన్నారు.

స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

నిజామాబాద్‌అర్బన్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని యూఎస్‌ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం నగరంలో ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. సంఘ ప్రతినిధులు నాగరాజు, పెద్ది సూరి, మహేష్, ప్రశాంత్, మారుతి, అభిషేక్ వేణు, రాజు, సంతోష్, అజయ్, నవీన్, అభిషేక్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గ్రామాల్లో బీజేపీకి పెరిగిన ఆదరణ

సిరికొండ: గ్రామ స్థాయిలో బీజేపీకి ప్రజాదరణ బాగా ఉందని పార్టీ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహంనాయుడు తెలిపారు. మండలంలోని పాకాల, తూంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో గురువారం ఆయన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. పాకాలలో ఎవరెస్ట్ అధిరోహకురాలు మాలావత్ పూర్ణ తండ్రి దేవిదాస్‌తో సభ్యత్వం నమోదు చేయించినట్లు ఆయన తెలిపారు. నాయకులు అనిల్‌కుమార్, రుక్మాజీ, గంగాధర్, రమేష్, రాజేశ్వర్, బాలరాజ్, మోహన్, సాయిలు, సుమన్ పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలి



ధర్పల్లి: నల్గొండ జిల్లాలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారంటూ ఎంపీడీవోతో పాటు ఇద్దరు జీపీ కార్యదర్శులను సస్పెన్షన్ చేయడం సరికాదని, వెంటనే సస్పెన్షన్లను ఎత్తివేయాలని తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రెబ్బ సుమన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన మండల జీపీ కార్యదర్శులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సస్పెన్షన్లను ఎత్తివేయకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎంపీడీవో బాలకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీవో భాస్కర్, జీపీ కార్యదర్శులు సుభాషిని, చంద్రకళ, సాయికుమార్ ,అశోక్, విజయ, దిలీప్, ఇలియాస్, శ్రీహరి ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

డిచ్‌పల్లి: గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం డిచ్‌పల్లి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. జీతాలు జిల్లాకు వచ్చాయని త్వరలో వారి ఖాతాల్లో జమచేస్తామని ఎంపీడీవో తెలిపారు. నాయకులు గంగాధర్ సాయినాథ్, సాయిలు, రాజన్న ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



సుభాష్‌నగర్: నగరంలోని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ శ్రద్ధానంద్ గంజ్‌లోని దడువాయి యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా రణం రవీందర్‌గౌడ్, కోశాధికారిగా ఉమేష్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్ ఎన్నికయ్యారు. సీనియర్ దడువాయిలు, సభ్యు లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛతా హీ సేవ



నిజామాబాద్ సిటీ: నగరంలోని దుబ్బ ప్రభుత్వ పాఠశాలలో గురువారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుధ్య సిబ్బంది పాఠశాలలో స్వచ్ఛత, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మానవహారం, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్‌లో గురువారం విద్యుత్‌శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యుత్‌శాఖ ఏఈ బాబా శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో సమస్యలు వస్తే, రైతులు, ప్రజలు నేరుగా విద్యుత్ పనులు చేయవద్దని, సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోతే 1912 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. లైన్‌మెన్లు పీర్‌సింగ్, సంతోష్, మోహన్, ఫకీరా ఉన్నారు.

నగరంలో రాష్ట్ర బృందం పర్యటన

నిజామాబాద్ సిటీ: నగరంలో గురువారం వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి బృందం సభ్యులు పర్యటించారు. కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని అపార్టుమెంట్‌ల వల్ల నాలాల కబ్జా, డ్రెయినేజీల స్థితి, కుంటల తీరుతెన్నులను సభ్యులు పరిశీలించారు. చక్రపాణి మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలపై కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. సభ్యులు వర్మ, ప్రవీణ్, శ్రీనివాస్, రత్నాకర్ ఉన్నారు.

రైల్వే గేటు వద్ద యువకుడి హల్‌చల్



నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్ రైల్వే గేటు వద్ద గుర్తు తెలియని యువకుడు హల్‌చల్ చేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్నం రైల్వేగేటు పడటంతో గుర్తు తెలియని యువకుడు రైలు పట్టాలపై రాళ్లు పెట్టి రైల్వేట్రాక్‌పై కూర్చున్నాడు. ఆ సమయంలో నిజామాబాద్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తున్న ఇంజన్ లోకో పైలెట్ పట్టాలపై ఉన్న వ్యక్తిని గమనించి గేట్‌మన్‌రాజుకు సమాచారం అందించి పట్టాలకు కొద్ది దూరంలోనే ఇంజన్‌ను నిలిపివేశాడు. గేట్‌మన్ రాజు వెంటనే యువకుడి వద్దకు వెళ్లగా సదరు యువకుడు గేట్‌మన్‌తో గొడవకు దిగి రాళ్లతో దాడి చేశాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తామనడంతో ట్రాక్‌మన్‌తో పాటు స్థానికులు ఆ యువకుడికి చెప్పడంతో అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనతో కొంత ట్రాఫిక్ ఏర్పడగా కొంత సేపటికి క్లియరైంది.

బాలమణికి డాక్టరేట్



నిజామాబాద్‌అర్బన్/ నిజామాబాద్‌నాగారం: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి బాలమణికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఓయూలో ఆచార్య సునీల్‌కుమార్ పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ సెలెక్టెడ్ ట్రెనింగ్ మెథడ్స్ ఆన్ మోటర్ ఫిట్‌నెస్ డెవలప్‌మెంట్ ఎమాంగ్ కాలేజ్ లెవెల్ వాలీబాల్ ప్లేయర్స్ ఇన్ నార్త్ తెలంగాణ రీజియన్ ఇన్ రిలేషన్ టు పెర్ఫార్మెన్స్' అనే అంశంపై డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. బాలమణి సేవలను గుర్తించిన విద్యాశాఖ ఈ ఏడాది 2024 విద్యాసంవత్సరానికి ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ గా ఎంపిక చేసింది. దీంతో రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. బాలమణికి డాక్టరేట్ ప్రదానం కావడంతో జీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి





పాల్దా సొసైటీ మహాజనసభలో పాల్గొన్న సభ్యులు.. తూంపల్లిలో మాట్లాడుతున్న రాములు నాయక్

నిజామాబాద్ రూరల్/సిరికొండ/మోపాల్: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతులు, వివిధ సొసైటీల సభ్యులు కోరారు. గురువారం పలు గ్రామాల్లో సొసైటీ మహాజన సభలు నిర్వహించారు. రూరల్ మండలం పాల్దాలో నిర్వహించిన సభలో చైర్మన్ కొలాస్ శ్రీనివాస్, సభ్యులు మాట్లాడారు. సొసైటీ పరిధిలోని కొందరికి జిల్లా సహకార సంఘం బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిరికొండ మండలం తూంపల్లి పీఏసీఎస్‌లో నిర్వహించిన సభలో రుణమాఫీ పొందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రుణాలు మాఫీ అయ్యేలా చూస్తామని చైర్మన్ రాములు నాయక్ తెలిపారు. అలాగే పలు అంశాలపై చర్చించారు. మోపాల్ సొసైటీ ఆవరణలో చైర్మన్ గ్యానాజీ గంగారెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. రానున్న వానాకాలం సీజన్‌లో కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయాలని, రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలని, కొత్త రుణాలు అందించాలని సభ సభ్యులు తీర్మానించారు. సొసైటీల సభ్యులు, అన్నదాతలు తదితరులు పాల్గొన్నారు.



మోపాల్‌లో మాట్లాడుతున్న చైర్మన్ గంగారెడ్డి

మహిళ అదృశ్యం

ఖలీల్‌వాడి: నగరంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతానికి చెందిన అట్లగట్ల లక్ష్మీ (59) అదృశ్యమైనట్లు ఎస్సై శ్రీకాంత్ గురువారం తెలిపారు. ఇంట్లో గొడవల కారణంగా ఆగస్టు 28న ఇంట్లో నుంచి బయటకు వెళ్లగా.. ఇప్పటికీ తిరిగి రాలేదన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ఊరపండుగ



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లిలో గురువారం ఊరపండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీడీసీ ప్రతినిధులు అశోక్, గంగాధర్, గంగారాం, రవి, సైదులు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

నేడు విద్యుత్‌సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని డీ–2 సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లమ్మగుట్ట, ఖలీల్‌వాడీ ఫీడర్లలోని వీక్లీ మార్కెట్, నాగేంద్ర గుడి, పూసలగల్లి, ప్రగతినగర్, బాంబే నర్సింగ్‌హోమ్, పోచమ్మగల్లి, తిరుమల టాకీస్ రోడ్డు, చీలి హనుమాన్ టెంపుల్ ప్రాంతాల్లో ఉదయం 8గం.ల నుంచి 9గం.ల వరకు కరెంట్ కోత ఉండనున్నట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్ 77,900 వెండి (కిలో) 94,500
22 క్యారెట్స్ 71,872 – నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు


చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	35	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	60	90	దోసకాయ	40	60
దొండకాయ	40	60	ఆలుగడ్డ	40	60
బీర్నిసకాయ	60	90	గోబిగడ్డ	25	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	80
వంకాయ	40	60	బీట్‌రూట్	45	75
పాలకూర	50	90	కరివేపాకు	50	75
మెంతికూర	90	140	చామగడ్డ	50	75
కొత్తిమీర	60	90	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1 దేవర(తెలుగు)-8.10,11.40,3.10, 6.40,10.10
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 దేవర(తెలుగు)-7.40,11.15,2.50, 6.25, 10.00
స్క్రీన్-2 దేవర(తెలుగు)-8.40,12.15,3.50, 7.25,11.00
స్క్రీన్-3 మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.30 6.00 9.00
స్క్రీన్-4 తుంబడ్(హిందీ)-1.25,7.20 స్త్రీ-2(హిందీ)-4.05 ,10.00
లలితామహల్ దేవర(తెలుగు)
దేవి దేవర (తెలుగు)
నటరాజ్ దేవర(తెలుగు)
విజయ్ బొమ్మరిల్లు(తెలుగు)

కార్మికులకు వైద్య పరీక్షలు

ధర్పల్లి: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో జీపీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు అవసరమైన వారికి మందులనుఅందజేశారు. ఎంపీడీవో బాలకృష్ణ, మండల వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి, సృజన, దినేష్ తదితరుల పాల్గొన్నారు.